క్లుప్తంగా

సమగ్ర విచారణ చేపట్టాలి



వర్ని(రుద్రూర్): రుద్రూర్‌లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థిని రక్షిత మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నందున సమగ్ర విచారణ చేపట్టాలని పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు నడిపింటి కార్తీక్ డిమాండ్ చేశారు. వర్నిలో ఆదివారం ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పందించి పారదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. నాయకులు ఇమ్రాన్‌ఖాన్, రాకేష్, ప్రశాంత్ ఉన్నారు.

వైద్య సిబ్బందిని నియమించాలి



రుద్రూర్: ఆరోగ్య కేంద్రాల్లో అవసరమగు వైద్య సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు డిమాండ్ చేశారు. కోటగిరిలో ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. నాయకులు విఠల్‌గౌడ్, నల్లగంగాధర్, సునీల్ కుమార్, కప్ప సాయిలు, నాగేష్, సాయిలు, గంగాధర్ పాల్గొన్నారు.

ఘనంగా పొలాల అమావాస్య



నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో ఆదివారం ఎడ్ల పొలాల అమావాస్య పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. బసవన్నలను అందంగా అలంకరించి వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హనుమాన్ ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేయించారు. బినోల సొసైటీ చైర్మన్ హన్మండ్లు, వీడీసీ ప్రతినిధులు సురేష్, స్వామి, రాజేశ్వర్, మోహన్, భీంరెడ్డి పాల్గొన్నారు.

బినోల సొసైటీని విభజించాలి



నవీపేట: మండలంలోని బినోల సొసైటీని మునుపటి మాదిరి విభజించాలని సొసైటీ పాలకవర్గ సభ్యులు కోరారు. ఈమేరకు ఆదివారం వారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో మోకన్‌పల్లి సొసైటీని బినోల సొసైటీలో విలీనం చేశారని పేర్కొన్నారు. దూరభారంతోపాటు పని భారాన్ని తగ్గించేందుకు వేర్వేరుగా సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన రైతులకు రుణమాఫీని వర్తింపజేయాలని కోరారు. సొసైటీ చైర్మన్ యగ్గారి హన్మండ్లు, డైరెక్టర్లు విజయ్, భానుచందర్, రమణారావ్, నవీన్‌రావ్, గంగాధర్, శ్రీనివాస్, సీఈవో రమేష్ ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల ఆర్య వైశ్య సంఘం సభ్యులు హాజరై మండల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కమ్మర్‌పల్లికి చెందిన దొంతుల రమణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బెజగం వెంకటేష్, కార్యదర్శిగా జొన్నల భూషణ్, కోశాధికారిగా కట్కం భాస్కర్, సలహాదారులుగా చిటికేశి గంగాధర్, నాగభూషణం, ఆమెడ నరేందర్ ఎన్నికయ్యారు. సభ్యులు నల్ల గణేష్‌గుప్తా, చిటికేశి రఘు, శంకర్, నీలి వేణుగోపాల్ ఉన్నారు.



భారీ వర్షానికి అలుగు పారుతున్న మోతె చెరువు



ముప్కాల్‌లో మక్క పంటలో భారీగా చేరిన వర్షపు నీరు



సాలూర శివారులో సోయా పంటలో నిలిచిన వర్షపునీరు



మామిడిపల్లిలో రహదారిపై నిలిచిన వరద నీటిని పొక్లెయిన్ సహాయంతో తొలగిస్తున్న అధికారులు

నిలిచిన రాకపోకలు

ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. ఈక్రమంలో ఆదివారం అన్ని మండలాలు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారి, అలుగులు పారుతున్నాయి. వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు మండలాలు, గ్రామాల్లో వరద నీరు రోడ్లు, వంతెనలపై నుంచి జోరుగా ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల రహదారులు కోతకు గురవ్వడంతోపాటు, కుంగిపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. –సాక్షి నెట్‌వర్క్



పోతంగల్ మండలం కొల్లూర్‌- దోమలెడ్గి రహదారిపై నిలిచిన రాకపోకలు



చందూరు వాగులో నుంచి చెత్తాచెదారాన్ని తీయిస్తున్న మండల అధికారులు



చిట్టాపూర్, వన్నెల్(బి) గ్రామాల మధ్య రోడ్డును మూసి వేసిన అధికారులు



పెద్దవాగు రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



బెల్లాల్ జీపీ భవనం (పునరావాస కేంద్రం) లో బాధితులతో మాట్లాడుతున్న తహసీల్దార్ విఠల్



బోధన్ మండలం నాగన్‌పల్లి శివారులో ఉధృతంగా ప్రవహిస్తున్న పసుపు వాగు



బషీరాబాద్‌లో అలుగెల్లిన కాడి చెరువు



మాక్లూర్‌లో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డీపీవో తరుణ్‌కుమార్



ముప్కాల్ పాఠశాల ఆవరణలో నిలిచిన నీరు



వర్నిలో ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్ గద్దె

అధికారులు అప్రమత్తం..

సాక్షి నెట్‌వర్క్: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. ఆర్మూర్ మండలం మామిడిపల్లి వద్ద జాతీయ రహదారిపై వరద నీరు నిలిచి, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఎస్‌హెచ్‌వో రవి కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్ జేసీబీ సహాయంతో వరద నీటిని తొలగింప చేశారు. మాక్లూర్ మండల కేంద్రంలో జరుగుతున్న పారిశుధ్య పనులను డీపీవో తరుణ్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. రోడ్లపై నిలిచిన వర్షపునీటిని పారిశుధ్య కార్మికులతో తొలగింపజేశారు. బోధన్ మండల ప్రజలు అప్రమత్తతంగా ఉండాలని తహసీల్దార్ విఠల్, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని బెల్లాల్ గ్రామంలో వారు పర్యటించి లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ గృహాల్లో ఉంటున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. బోధన్‌లోని డ్రెయినేజీలు, కాలువల్లో చెత్తను అధికారులు తొలగింపజేశారు. వెంకటేశ్వర కాలనీ, సరస్వతి నగర్, గోషాల కాలనీ, అనీసా నగర్, రెంజల్ బేస్ కింద బాగంలోని కాలనీల్లో కమిషనర్ వెంకట నారాయణ, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జయరాజ్‌లు పర్యటించారు. వరద బాధితులకు కౌన్సిలర్ హాల్‌ను పునరావాస కేంద్రాంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు.

తప్పనిసరి అయితే తప్ప బయటకు రావద్దు

● ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి అయితే తప్ప బయటకు రావద్దని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, పశువులు మేపడానికి వెళ్లే కాపరులను వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. రైతులు పంటపొలాల వద్ద కరెంటుతో జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు చెరువులు, చెక్‌డ్యాంల సందర్శను వెళ్లి, ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండి అవసరం ఉన్న వారికి సహాయం అందించాలని పేర్కొన్నారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్ద వాగు



బురదమయమైన మోస్రా వైకుంఠధామం

ఆర్మూర్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు..

పెర్కిట్(ఆర్మూర్):రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం అధికారులు కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూంలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు అబ్దుల్ సలీం, సీనియర్ అసిస్టెంట్ 9396282202, అల్లూరి మోహన్ ఆఫీస్ సబార్డినేట్ 7093570034 అందుబాటులో ఉంటారు. అలాగే రాత్రి 8 గంటల నుంచి ఉదయం వరకు ఎల్ దిలీప్, జూనియర్ అసిస్టెంట్ 9182794499. ఎం నరేష్, ఆఫీస్ సబార్డినేట్ 6301799590 అందుబాటులో ఉండనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజు వెల్లడించారు. అలాగే పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.



బోధన్ మండలం పసుపు వాగు పరిస్థితిని పరిశీలిస్తున్న రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి



బోధన్‌లోని డ్రెయినేజీలో ఉన్న చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ కార్మికులు



వర్ని మండలంలో లోతట్టు ప్రాంతంలో పర్యటిస్తున్న డిప్యూటి తహసీల్దార్ సాయిలు



బోధన్‌లోని శర్బతీ కెనాల్ కాలువల్లో చెత్తను తొలగిస్తున్న బల్దియా సిబ్బంది

సంగీతంతో పనిలో ఉత్సాహం పెరుగుతుంది





మాట్లాడుతున్న సినీనటి ఎస్తర్.. కమిషనర్ మకరందు

నిజామాబాద్ రూరల్: సంగీతంతో పనిలో ఉత్సాహం పెరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఆదివారం సంగీత్ కల్చరల్ అకాడమీ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్, విశిష్ట అతిథిగా సినీ నటి ఎస్తర్ నోరోన్హా హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం, సంస్కృతి అలవడడానికి సంగీతం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సినీ నటి మాట్లాడుతూ.. ఇందూరు రావడం సంతోషంగా ఉందన్నారు. సినీ నటి పాడిన పాట అందరిని ఆకట్టుకుంది. అనంతరం ప్రముఖులకు అవార్డులను అందజేసి సన్మానించారు. విద్యావేత్త వాణిగడ్డం, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్, గైన గంగారాం, హరిప్రసాద్, రెంజర్ల రాజేష్, గాయకురాలు విజయ, కా సర్ల నరేష్ రావు, అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు అష్ట గంగాధర్, రవినాయక్, క్రాంతికుమార్ ఉన్నారు.

ఆధ్యాత్మికం..

■ శివాలయంలో సామూహిక కుంకుమార్చన



నవీపేట(బోధన్): నవీపేట శివారులోని లింగం గుట్ట సమీపంలో స్వయంభూ శివాలయంలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక అష్టలక్ష్మీ కుంకుమార్చన నిర్వహించారు. కుంకుమార్చనలో 300 జంటలు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి సిద్ధిశ్వేర మహారాజ్ అష్ట లక్ష్మీ కుంకుమార్చనను విషితను వివరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

■ ఘనంగా మరిగమ్మ ఆలయ వార్షికోత్సవం

బోధన్ టౌన్(బోధన్): పట్టణంలోని తట్టికోట్ కాలనీలోగల మరిగమ్మ ఆలయ 26వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఈరపురం పోషెట్టి, ఉప్పల రామకృష్ణ, మహేందర్, పిట్ల అబ్బయ్య ఉన్నారు.



గెలుపోటములను సహజంగా తీసుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్): క్రీడాకారులు పోటీల్లో గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో రవికుమార్ అన్నారు. ఆర్మూర్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ పోటీలను ఎస్‌హెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. టెన్నికాయిట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ.. టోర్నిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 31 నుంచి అక్టోబర్ 4 వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మేడిదాల రవిగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, లక్ష్మీనర్సయ్య, బొజ్జ మల్లేష్‌గౌడ్, భూపతి, మర్కంటి గంగా మోహన్, శ్రీనివాస్ ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	కావేరి (తెలుగు) - 10.50, 7.35, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 1.10, 10. 40 స్త్రీట్-2 (తెలుగు) 10.40 తంగలాన్ (తెలుగు)- 04.15 అహ. విక్రమార్క (తెలుగు) - 7.35
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు)- 12.00, 3.35, 7.10, 10.45
స్క్రీన్-3	నేను కీర్తన (తెలుగు) - 12.05, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 3.15 ఆయ్ (తెలుగు) - 6.30 గబ్బర్‌సింగ్ - 9.35

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఏషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు) -10.10, 1.15, 4.20,7.30, 10.40
స్క్రీన్-2	గబ్బర్‌సింగ్(తెలుగు)-10.30,1.30 4.30,7.30,10.30
స్క్రీన్-3	తంగలాన్(తెలుగు)-11.50 సరిపోతు శనివారం(తెలుగు)-3.10 6.45,10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45 గబ్బర్‌సింగ్(తెలుగు)-10.20
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)-12.00,3.15,6.30, 9.45
స్క్రీన్-3	కాలం రాసిన కథలు(తెలుగు)-10.05 కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.10 నేను కీర్తన(తెలుగు)-4.25 ఆయ్(తెలుగు)-7.40 స్త్రీ-2(హిందీ)-10.45
స్క్రీన్-4	సీతారాం సిత్రాలు(తెలుగు)-9.40 సరిపోదా శనివారం(తెలుగు)-12.30 తంగలాన్(తెలుగు)-4.05 డిమోంటీకాలనీ-2(తెలుగు)-7.25,10.35
లలితామహల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	తంగలాన్(తెలుగు)-11.00,2.15,6.00 గబ్బర్‌సింగ్(తెలుగు)- 9.15 (రాత్రి)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	గబ్బర్‌సింగ్(తెలుగు)-11.00, 2.15, 6.00 -మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.00

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	90,200
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

ఉద్యోగ విరమణ సన్మానం

బోధన్: ఎడపల్లి మండలంలోని మంగల్‌పాడ్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం, ఇన్‌చార్జి ఎంఈవో కొసరాజు రామారావు ఉద్యోగ విరమణ చేశారు. ఈసందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పీఆర్‌టీయూ జిల్లా, వివిధ మండలాల ప్రతినిధులు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు హాజరై ఆయనను సన్మానించారు. బోధన్ ఎంఈవో నాగ్‌నాథ్, నాయకులు మోహన్‌రెడ్డి, ఇల్తెపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ నాయకుడు మహేశ్ అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి పరామర్శించారు. జాన్కంపేట్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న తలారి బక్కన్నను పరామర్శించారు. నర్సారెడ్డి, గుడాల మోహన్, గట్టవుతల నర్సారెడ్డి, టక్కరి గంగాధర్, చరణ్, గంగారెడ్డి ఉన్నారు.

వీడీసీ మాజీ చైర్మన్‌కు సన్మానం

రెంజల్(బోధన్): మండలంలోని దూపల్లిలో ఆదివారం కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి కమిటీ తాజా మాజీ చైర్మన్ లింగంయాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ప్రతీ సమస్యకు ప్రభుత్వం పై ఆధారపడకుండా గ్రామాభివృద్ధి నిధులతో స్థానిక సమస్యలను పరిష్కరించుకునవచ్చని లింగం పేర్కొన్నారు. గ్రామంలోని కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ ఎస్సైగా ఇంద్రకరణ్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ ఎస్సైగా ఇంద్రకరణ్ రెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహించిన ఇంద్రకరణ్ రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వేల్పూర్: మండలంలోని పడగల్ ఉన్నత పాఠశాలకు చెందిన 2011-12 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం లక్కోర సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా తమకు బోధించిన ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలలో చదువుకున్న రోజులను, మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఉల్లాసంగా గడిపారు. ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్‌రావు, అశోక్, గంగాధర్, లింబాద్రి, లక్ష్మీనారాయణ, గంగామోహన్, గంగనర్సయ్య, రాజేందర్‌గౌడ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మేడపాటి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు





బోధన్‌రూరల్/బోధన్: బోధన్ పట్టణంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, బోధన్ నియోజకవర్గ ముఖ్యనేత మేడపాటి ప్రకాష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తన కార్యాలయంలో మేడపాటి ప్రకాష్‌రెడ్డి పార్టీశ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. పార్టీ శ్రేణులు ఆయనను గజమాలతో సత్కరించారు. మండలంలోని అమ్దాపూర్ గ్రామంలోగల మహంకాళి అమ్మవారి ఆలయంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు మేక సంతోష్, సుధాకర్ చారి, శ్రీధర్, వినోద్, బాల్‌రాజ్, మనోహర్, ప్రవీణ్, సరిన్, ఇంద్రకరణ్, గోపికృష్ణ, సిర్ప సుదర్శన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

WALK - IN INTERVIEW



కామారెడ్డి కేంద్రంగా ఉంటూ.. కామారెడ్డి పట్టణములో పరిసర ప్రాంతాలలో ప్రకటనలు సేకరించుటకు చురుకైన,
Advt. Representatives / ఫీల్డ్ స్టాఫ్ కావలెను.
మీ ప్రాంతంలోనే ఒక బాధ్యతాయుతమైన ఉద్యోగం చేయాలనుకుంటే సంప్రదించండి..
విద్యార్హత : 10వ తరగతి లేదా ఆపైన
వయస్సు : 18 సం॥లు ఆపైన
ఇంటర్వ్యూ తేది : 04-09-2024 బుధవారం రోజున ఉదయం 11 గం॥ల నుండి మధ్యాహ్నం 3:30 గం॥ వరకు.
ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్స్‌తో ఈ దిగువ చిరునామాలో సంప్రదించగలరు.
సాక్షి రేపటికి ముందడుగు
స్థలం: సాక్షి సిటీ ఆఫీస్, కవితా కాంప్లెక్స్ మొదటి అంతస్తు, హరిత హోటల్ ప్రక్కన బస్టాండ్ దగ్గర, నిజామాబాద్. సెల్ నెం. 9912220764

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899